పసికందు మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

ప్రత్తిపాడు(ఏలేశ్వరం), న్యూస్‌టుడే: ముక్కుపచ్చలారని పసికందు మృతదేహాన్ని వీధికుక్కలు పీక్కుతిన్న హృదయవిదారక ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో చోటుచేసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రికి కూతవేటు దూరంలో శుక్రవారం ఈ ఘటన వెలుగుచూసింది. గుర్తుతెలియని వ్యక్తులు ఊపిరి ఉండగానే పసికందును తుప్పల్లో పడేశారా, లేక చనిపోయిన అనంతరం పడేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తుప్పల మాటున ఉన్న శిశువు మృతదేహాన్ని రహదారిపైకి తీసుకొచ్చి వీధికుక్కలు తినడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని అవశేషాలను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేపట్టినట్లు సీఐ బి. సూర్య అప్పారావు తెలిపారు.

అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయండి

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో వివిధ ఇంజినీరింగ్ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించారు. మండలాల వారీగా చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు రహదారులను అందుబాటులోకి తేవాలన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణం, పీఎంశ్రీ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలన్నారు. జలవనరులు, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ విభాగాల్లో చేపట్టిన పనుల్లో వేగం పెంచాలన్నారు. ● కలెక్టరేట్‌లో జలవనరులు, వ్యవసాయం, పౌరసరఫరాల సంస్థ అధికారులతో కలెక్టర్ హరేంధిరప్రసాద్ సమీక్షించారు. రానున్న రబీ సీజన్‌కు సంబంధించి ఈ నెల 16న సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధులున్నవారికి ఎన్నికల విధులొద్దు

● కలెక్టర్‌కు రాష్ట్రోపాధ్యాయ సంఘం వినతి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నియమించిన ఉపాధ్యాయుల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను విధుల నుంచి మినహాయించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్‌టీయూ) జిల్లా ప్రతినిధులు కోరారు. శుక్రవారం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.సత్యనారాయణ, పి.రామకృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మోర్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో దూరప్రాంతాల్లో విధులు కేటాయించడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, పోలింగ్ అనంతరం తిరిగి ఇంటికి చేరడానికి అవస్థలు ఎదుర్కొన్నారని తెలిపారు. దాంతో పంచాయతీ ఎన్నికలకు పక్క మండలాల్లో విధులు, అదే నియోజకవర్గంలో విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ విధులు నిర్వహించిన పీవో, ఏపీవో, ఓపీవోలకు ఓడీ సౌకర్యం కల్పించాలని, 58 ఏళ్లు నిండిన ఉపాధ్యాయులను కూడా ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని కోరారు. పారితోషికంలో అసమానతలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌టీయూ ప్రతినిధులు జి.రామ్‌తేజ, కుసుమంచి కాశీవిశ్వనాథ్, ఎస్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఎండీ మియాఖాన్, బి.మహేశ్, ఎం.లోవరాజు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లి పందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (14 నవంబరు 2026, శనివారం), రేపు (15 నవంబరు 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9550128306** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సర్పంచి పదవికి.. మలుపు తిరిగిన వేలం ప్రక్రియ

● దుర్గాడలో ఇటీవల రూ.1.20 కోట్లకు దక్కించుకున్న జనసేన నేత
● తాజాగా అంతే మొత్తం శివాలయానికి ఇచ్చి పోటీలో ఉంటామని మరో నేత వెల్లడి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడలో సర్పంచి పదవికి చేపట్టిన వేలం ప్రక్రియ మలుపు తిరిగింది. ఇక్కడ ఈనెల 11న రాత్రి శివాలయం అభివృద్ధి కోసం సర్పంచి పదవికి వేలం నిర్వహించగా రూ.1.20 కోట్లకు జనసేనకు చెందిన జ్యోతుల గోపాలకృష్ణ దక్కించుకున్నారు. ఒకవేళ పోటీ జరిగితే గ్రామ పెద్దలు ఈయన తరపున దేవుడి అభ్యర్థిగా ప్రచారం చేసి గెలిచేందుకు కృషి చేస్తారు. అయితే శుక్రవారం రాత్రి జనసేన మండల అధ్యక్షుడు, దుర్గాడ 4 ఎంపీటీసీ విజేత జ్యోతుల శ్రీనివాస్ శివాలయం ఎదుట సమావేశం నిర్వహించారు. శివాలయానికి రూ.1.20 కోట్లు విరాళంగా ఇస్తానని, సర్పంచి స్థానాన్ని జనరల్ మహిళకు రిజర్వ్ చేసినందున ఎన్నికల్లో తన భార్యను పోటీలో నిలపనున్నట్లు ప్రకటించారు. ఓడినా, గెలిచినా తానిచ్చే విరాళానికి సంబంధం లేదన్నారు. ఎవరైనా పోటీ చేయవచ్చన్నారు. డబ్బు ఇచ్చానని దేవుడి అభ్యర్థిగా పోటీలో నిలపనని చెప్పారు. విధి విధానాలతో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలకు వెళ్తానన్నారు. ప్రజాస్వామ్యంలో ఓట్లు వేసి ఎన్నుకుంటే నిలదీసి అడిగే హక్కు ఉంటుందన్నారు. గతంలో సమావేశమని చెప్పి ప్రజల అంగీకారం లేకుండా సర్పంచి పదవికి వేలం నిర్వహించారని ఆరోపించారు. పాట రూపంలో ఆలయ కమిటీ నిర్ణయించిన రూ.1.20 కోట్లను ఎటువంటి షరతులు లేకుండా విరాళంగా చెల్లిస్తానన్నారు.

ఓపీఎస్‌కు నిధి పోర్టల్‌లో దరఖాస్తు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) నుంచి ఓపీఎస్(పాత పెన్షన్ విధానం)కు మార్పు కోరుతున్న అర్హులైన డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు డిసెంబరు 31లోపు తప్పనిసరిగా నిధి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పిల్లి రమేష్ సూచించారు. సందేహాలుంటే జిల్లా విద్యాశాఖకు చెందిన ఎం.రవికుమార్(9030611400)ను సంప్రదించాలన్నారు.

IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: KAKINADA.

O.S. No. 1034/2025

Betweent:
Gonchala Rama Mani ...Plaintiff
And
Dangeti Divya Sri ...Defendant

NOTICE TO THE DEFENDANT

To
Dangeti Divya Sri,
D/o Ramprasad,
D.No. 4-1,
Main Road, Indrapalem,
Kakinada, Kakinada District

In the above matter the Defendant is avoiding to take court summons intentionally. So It is hereby informed to attend before this Hon'ble court on 07-12-2026 at about 10:30 a.m. either in person or by Advocate, otherwise proceedings follows in your absence.

Kakinada **Guthula Venkata Ramana**
Dt.13-11-2026 Advocate, Kakinada.



అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తున్న మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి కన్నబాబు, వైకాపా మేయర్ అభ్యర్థి కాద సత్యశ్రీ

39 మందితో వైకాపా అభ్యర్థుల తొలి జాబితా విడుదల

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థలో 66 డివిజన్లకుగాను తొలి విడతలో 39 డివిజన్లకు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. శుక్రవారం స్థానిక డీ-కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైకాపా మేయర్ అభ్యర్థి కాద సత్యశ్రీతో కలిసి కాకినాడ నగర, గ్రామీణ నియోజకవర్గాల వైకాపా కోఆర్డినేటర్‌లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కురసాల కన్నబాబు జాబితాను విడుదల చేశారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ విలీన గ్రామాల సమస్యను పరిష్కరించకుండా, డివిజన్ల పునర్విభజనపై నెలకొన్న వివాదాలను పక్కనపెట్టి ప్రభుత్వం హడావుడిగా ఎన్నికలకు వెళ్తోందని ఆరోపించారు.

డివిజన్	వైకాపా అభ్యర్థి పేరు
2	వడ్డి మణికుమార్
3	నల్లబిల్లి సుజాత
6	కంపర వరలక్ష్మి
8	అమలదాసు అప్పారావు
10	నీపీఐ(వైకాపా మద్దతు)
16	జె.కరుణాకర్
18	అంకాడి సత్తిబాబు
19	పినపోతు సత్యవేణి
20	సంగాడి సత్యవేణి
21	పేర్ల అపర్ణ
22	కాటాడి ఆదినారాయణ
23	సిద్ధాంతపు శ్రీదేవి
24	వెలమల లక్ష్మి
25	కొండా సతీశ్‌కుమార్
26	దోని చిట్టిబాబు
27	కాకరపర్తి కుసుమకుమారి
28	మల్ల గణకిషోర్‌కుమార్
29	మీసాల ఉదయ్‌కుమార్
30	డోకుబుర్ర భద్రం
31	బత్తిన పైడితల్లి
34	సంగాని నందం
35	బర్రె రాంబాబు
36	రాగిరెడ్డి అరుణ్‌కుమార్(బన్నీ)
39	టేకుమూడి మాలతి
40	మండల శ్రీనివాస్
41	వాసిమ్ జాఫర్ మహ్మద్(అజ్జు)
42	సన్నపు అనూష
44	నాయని సత్యనారాయణ
45	రోకళ్ల రమాదేవి
47	బెండా నాగేశ్వరి
48	రాగిరెడ్డి సత్యనారాయణ స్వామినాయుడు(హనీ)
49	పంతాడి భవాని
51	యార్లగడ్డ పద్మజ
53	జీఎస్ఎన్ రామకృష్ణ (గేదెల రమేశ్)
54	కందాల మహాలక్ష్మి
58	గూటాల రామకృష్ణ
60	కోరిమిల్లి బాలాప్రసాద్
62	యు.వెంకటేశ్వరరావు(దొరబాబు)
66	పాటి వీరవెంకటసూర్యనారాయణ

మనసుపై గెలుపు.. భవితకు మలుపు

మానసిక ఆరోగ్య మాసోత్సవంలో విద్యార్థులకు అవగాహన



అల్లిపూడి కేజీబీవీలో అవగాహన కల్పిస్తున్న నిపుణురాలు

న్యూస్‌టుడే, రౌతులపూడి, అల్లిపూడి(కోటనందూరు)

ఒత్తిడి లేని చదువు, ఆనందంగా జీవితం.. ఈ నినాదంతో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్కులే కొలమానం కాదని, మనసు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తుకు బంగారు బాటపడుతుందని మానసిక ఆరోగ్య మాసోత్సవం - 2026లో భాగంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివరిస్తున్నారు.

ప్రశ్నల ద్వారా..

ఇంటర్ విద్యార్థులకు లివ్‌డ్ ఎక్స్‌పీరియన్స్, హియర్డ్, రియల్ వాయిస్, రియల్ చేంజ్ అనే ఇతివృత్తంతో పరస్పర చర్చలు కొనసాగిస్తున్నారు. పరీక్షలు, ర్యాంకుల కోసం సాధారణంగా చర్చ సాగుతుంది. దీనికి భిన్నంగా ఈరోజు మిమ్మల్ని నిజంగా సంతోషపరిచిన విషయం ఏమిటి అనే చిన్న చిన్న ప్రశ్నల ద్వారా విద్యార్థుల నుంచి సమాధానాలు సేకరిస్తున్నారు. నిన్న రాత్రి ప్రశాంతంగా నిద్రపోయాను, చాలా రోజుల తర్వాత అమ్మతో కలిసి భోజనం చేశాను, స్నేహితులతో ఎలాంటి ఒత్తిడి లేకుండా గంట సేపు మాట్లాడా అంటూ తమను సంతోష పరిచిన విషయాలను విద్యార్థులు వివరిస్తున్నారు. సమాధానాలు విన్న నిపుణులు ఆనందం అంటే పెద్ద విజయాల్లోనే ఉండదని, రోజువారీ జీవితంలో చిన్న విషయాలను గుర్తించడంలో నిజమైన సంతోషం ఉందని వివరించారు. ఒత్తిడిని దాచుకోకుండా తమ భావాలను తల్లిదండ్రులు, స్నేహితులు, ఉపాధ్యాయులతో పంచుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చనే విషయాన్ని తెలియజేస్తున్నారు. సానుకూల దృక్పథం ద్వారా ఎలాంటి పరీక్షలనైనా ఎదుర్కొవచ్చనే భరోసా కల్పిస్తున్నారు.

పరిసరాల నుంచి పాఠాలు..

పదో తరగతి విద్యార్థులకు ప్రకృతి నడక, ఆత్మపరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తరగతి గదుల్లో కాకుండా ఆరుబయట ప్రశాంత వాతావరణంలో అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాల నుంచి నచ్చిన వస్తువులను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వారి ఎంపికల ద్వారా వ్యక్తిగత ఆసక్తి, ఆలోచనా విధానం, నిర్ణయాలు తీసుకునే తీరు, భవిష్యత్తు లక్ష్యాలను అంచనా వేసి చర్చిస్తున్నారు.

జిల్లాలో అమలు ఇలా..

కాకినాడ జిల్లాలోని 46 ప్రాథమికోన్నత, 273 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మెంటల్ హెల్త్, కెరీర్ కౌన్సిలర్ల ద్వారా ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామని జీసీడీవో వెంకటలక్ష్మి, ఉపవిద్యాశాఖాధికారి ప్రభాకరశర్మ తెలిపారు. జిల్లాలో 14 మంది కౌన్సిలర్ల ద్వారా ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్నామని, ఆగస్టు నెలలో ఈ ప్రత్యేక శిక్షణ ప్రారంభించామన్నారు. విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, ఆత్మ పరిశీలన, స్వీయ అవగాహన పెంపొందించడం, మానసిక ఆరోగ్యంపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

నానమ్మా..! నాన్న రాలేదా..?

● రహదారి ప్రమాదంలో మృతి చెందిన తండ్రి కోసం చిన్నారుల ప్రశ్న
● హైవేపై అంధకారానికి ఒకరు బలి
● ఇటీవల తల్లి, ఇప్పుడు తండ్రి మరణంతో అనాథలైన పిల్లలు





నానమ్మ, తాతయ్య వద్ద ఉన్న ఉమా కారుణ్య, తమన్ ఆదిత్య వర్మ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తెల్లవారే సరికి తండ్రి మంచంపై కనిపించక పోవడంతో నాన్న.. పనికెళ్లి ఇంకా ఇంటికి రాలేదా నానమ్మ అంటూ ఇద్దరు చిన్నారులు నిద్రలేస్తూనే అడిగారు. వారికి ఏమీ చెప్పలేని స్థితిలో నాన్నమ్మ, తాతయ్య కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు అక్కడివారిని కంటతడి పెట్టించింది.

ఏం జరిగిందంటే..

గాడిమొగ పంచాయతీ చినవలసలకు చెందిన పెమ్మాడి విజయకుమార్(29) కాకినాడ పోర్టులో కూలీగా పనిచేస్తూ తల్లిదండ్రులు, ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటున్నారు. 216వ జాతీయ రహదారిలో సీతారామపురం వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడు మృతి చెందారు. పది నెలల క్రితం ఆయన భార్య దుర్గాదేవి టైఫాయిడ్ జ్వరంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు.

ఇంటికి చేరుకునే లోపే ప్రమాదం..

విజయకుమార్ మరో పది నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనగా ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రాంతంలో రహదారిపై విద్యుత్తు దీపాలు లేకపోవడంతో నల్లని ఆవును ద్విచక్ర వాహనంతో ఢీకొట్టారు. ఓ వ్యక్తి గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా 108లో తాళ్లరేవు సీహెచ్‌సీకి తరలించారు. అతడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరింగఎస్సై సత్యనారాయణ తెలిపారు.

చిన్నారులకు దిక్కెవరు..?

తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. ఉమా కారుణ్య మూడో తరగతి, తమన్ ఆదిత్య వర్మ ఒకటో తరగతి చదువుతున్నారు. నానమ్మ తాతయ్యలు రాఘవ, సూర్యనారాయణ వారికి ఆధారంగా మారారు. జాతీయ రహదారిపై సీతారామపురంలో శివుడి విగ్రహం వద్ద అంధకారంగా ఉండడం వల్లే తమ కుమారుడు ప్రాణాలుకోల్పోయాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

16 నుంచి మానవ హక్కుల కమిషన్ క్యాంపు కోర్టు

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ (ఏపీఎస్‌హెచ్‌ఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 20 వరకు రోజూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో క్యాంపు కోర్టు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉమ్మడి జిల్లా పరిధిలోని తూర్పుగోదావరి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, పోలవరం జిల్లాలను కలుపుకొని ప్రతినెల మూడో వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు రాజమహేంద్రవరంలో నెలవారీ క్యాంపు కోర్టు నిర్వహించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. నాలుగు జిల్లాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అవసరమైన దస్త్రాలు, వివరాలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు తమ విభాగాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు స్వయంగా హాజరై కేసుల వివరాలను కమిషన్‌కు సమర్పించాలన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కుడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	26,000
గటగట	23,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	22,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

పారంలేటు	125-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	236-00
స్కిన్‌లెస్	266-00

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

ఆఫీస్ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **1) లింగమల్లు వెంకటసత్య హరగోపాల్,** తండ్రి: చలపతిరావు, హార్డ్‌వేర్ షాప్ & స్టేషనరీ, డి.నెం. 12-6-2/1-2, తటవర్తి వారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ- 533001. తూర్పుగోదావరి జిల్లా. **2) లింగమల్లు శైలజ,** భర్త: వెంకట సత్య హరగోపాల్, బిజినెస్,డి.నెం. 12-6-2/1-2, తటవర్తి వారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ- 533001. తూర్పుగోదావరి జిల్లా. **3) బోదా త్రినాధరావు,** తండ్రి: కామరాజు, వాటర్ ప్లాంట్ డి.నెం.9-84, జయప్రకాష్ నగర్, పైలమ్మ తల్లి గుడి ఎదురుగా, కాకినాడ-533016, తూర్పుగోదావరిజిల్లా. వారు **ది.22.04.2024 నాటి లోన్ అగ్రిమెంట్ నెం. KKNDATF2404220007 గానూ ది. 13.03.2026 నాటికి చెల్లించవలసిన** బకాయిసొమ్ము **రూ.1,02,82,010/- (అక్షరాల ఒక కోటి రెండు లక్షల ఎనభై రెండు వేల పది రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ది.14.03.2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 18.03.2026 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

చెన్నైలోని గౌరవ ఎన్‌సిఎల్‌టి వారిచే తేది.09-11-2022 యొక్క ఉత్తర్వులు సి.పి. నెం.69-76 ఆఫ్ 2022 ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడినది. తదనందరం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింద ఉన్న కంపెనీల రిజిస్ట్రార్ దృవీకరించిన "పేరు మార్పు మేరకు జరిగిన ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్" ప్రకారం ది.30-11-2022 నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరును **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడినది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 12-11-2026న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది. 13.03.2026 నాటికి చెల్లించవలసిన** బకాయిసొమ్ము **రూ.1,02,82,010/- (అక్షరాల ఒక కోటి రెండు లక్షల ఎనభై రెండు వేల పది రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ది.14.03.2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగాఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తుల వివరములు

KKNDATF2404220007 అమలాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని దస్తావేజు నెం. 42158/2024 ద్వారా శ్రీమతి లింగమల్లు శైలజ తనఖా పెట్టిన స్థిరాస్తి వివరాలు.

గతంలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ సబ్ రిజిష్ట్రీ, కాకినాడ మండలం, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్, వార్డు నెం.10, బ్లాక్ నెం.12, టి.ఎస్.నెం. 1252, సూర్యారావుపేట, తటవర్తివారి వీధి, మొదటి అంతస్తులో ఆర్‌సిసి పైకప్పు మరియు ఇంటిలో ఓపెన్ టెర్రస్ పడమర భాగంలో ఉన్న గదికి ఆర్‌సిసి పైకప్పు మరియు డోర్ నెం. 12-6-2/1 మరియు 2 గల స్థలం మొత్తం 281.11 చ.గ.ల విస్తీర్ణంలో 140.55 చ.గ.లకు సంబంధించిన అవిభక్త మరియు నిర్దిష్టపరచని 1/2 వంతు వాటా ఈ క్రింది సరిహద్దుల పరిధిలో సమస్త అనుభవ హక్కులు, నీటి హక్కులు, దారి హక్కులు మరియు ఇతర సర్వ సుఖభోగ హక్కులతో సహా. **తూర్పు:** 63.3 అడుగులు - ఇతరుల స్థలం, **పడమర:** 63.3 అడుగులు - బోడే సూర్యమోహన్‌రావు గారి ఇల్లు మరియు స్థలం, **దక్షిణం:** 40 అడుగులు - తటవర్తి వారి వీధి, **ఉత్తరం:** 40 అడుగులు - ఇతరుల స్థలం.

తేది : 12.11.2026 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం : కాకినాడ. **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ నిరంజన్ దొర (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8895144004, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస